దరఖాస్తుల ఆహ్వానం

బోథ్, ఫిబ్రవరి 6 : మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆరు నుంచి పదో తరగతిలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం ఉమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా ఈ నెల 22వ తేదీలోగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆరో తరగతిలో 100 సీట్లు, ఏడు నుంచి పదో తరగతుల్లో ఖాళీ సీట్ల కోసం ఏప్రిల్ 7వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై మాట తప్పిన బీజేపీ

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 6: ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఎన్నికల సమయంలో బీజేపీ మాట ఇచ్చి తప్పిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ అన్నారు. సుప్రీం కోర్టులో నడుస్తున్న కేసుకు సంబంధం లేకుండా ఎస్సీ కులాల ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీకి పూర్తిస్థాయి మెజార్టీ ఉన్న నేపథ్యంలో ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు భరోసాగా కల్యాణ లక్ష్మి

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

భీంపూర్: కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

భీంపూర్, ఫిబ్రవరి 6: కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డలకు భరోసాగా నిలుస్తున్నదని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని రైతు వేదికలో అధికారులతో కలిసి 50 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, ముగ్గురికి షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకాలకు తోడుగా తులం బంగారం కూడా ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిదాస్, డీఈ శివరాం, ఆర్ఐ అశోక్, జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, సర్పంచ్‌లు మడావి లింబాజీ, బాదర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు నరేందర్‌యాదవ్, జహూర్‌అహ్మద్, సంజీవ్‌రెడ్డి, ధరమ్ సింగ్, జాదవ్ రవీందర్, ఆకటి నరేందర్‌రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నేరడిగొండ, ఫిబ్రవరి 6 : జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చట్ల ప్రవీణ్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ కొండ గోవర్ధన్ మంగళవారం నేరడిగొండలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు, మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి, అవసరమున్న చోట కొత్తవి నిర్మించాలని, స్కావెంజర్లను నియమించాలని కోరారు. ప్రతి కళాశాలకు ప్రహరీ నిర్మించేలా చూడాలని కోరారు. ఇక్కడ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి నర్సయ్య, రాజేశ్వర్ ఉన్నారు.

పరామర్శ

భీంపూర్, ఫిబ్రవరి 6 : నిపాని గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ షేక్ కాశీం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాశీం మృతి గురించి వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుచ్చారు. వెంటనే ఆయన నిపానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు కేమ రాజన్న, మార్కెట్టి అనిల్, నారాయణరెడ్డి ఉన్నారు.

క్షతగాత్రులకు..

తాంసి(తలమడుగు), ఫిబ్రవరి 6 : చెర్లపల్లి గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు బోల్తాపడి గాయపడ్డ క్షతగాత్రులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. క్షతగాత్రులకు అండగా ఉంటామని తెలిపారు. నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేశ్, నాయకులు అభిరాంరెడ్డి, అనిల్ అన్న యువసైన్యం కార్యకర్తలు ఉన్నారు.

వివేకజ్యోతి పోటీ పరీక్షలు ప్రారంభం

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

ఎదులాపురం, ఫిబ్రవరి 6 : స్వామి వివేకానంద రామకృష్ణ మఠంను స్థాపించి 125 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వివేకజ్యోతి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గోపాలకృష్ణ మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ యోగానంద సరస్వతి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని గోపాల కృష్ణ మఠంలో పోటీ పరీక్షలు ప్రారంభించారు. తాంసి, తలమడుగు, ఆదిలాబాద్‌రూరల్‌లోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ యోగానంద సరస్వతి మాట్లాడుతూ.. విద్యార్థులు స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులకు వివేకానందుని బోధనలు ఎంతో అవసరమని ఈ పుస్తకం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, శ్రద్ధ,త్యాగం, సేవా భావాలతో పాటు దేశభక్తి పెంపొందడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు ఆరే భూమన్న, ప్రధాన కార్యదర్శి కోరెడ్డి లెనిన్, జాయింట్ సెక్రటరీ లస్మయ్య, సభ్యులు హన్మండ్లు, శ్రీధర్, వర్షిణి, ఉపాధ్యాయులు ఉన్నారు.



మాట్లాడుతున్న గోపాలకృష్ణ మఠం పీఠాధిపతి యోగానంద సరస్వతి

గిరిజనులకు సన్మానం

ఉట్నూర్, ఫిబ్రవరి 6 : ఢిల్లీ కేంద్రంగా జనవరి 26వ తేదీన నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న గిరిజనులను ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా శాలువాతో సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో వారితో మాట్లాడారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఇంద్రవెల్లికి చెందిన ఆత్రం భీంబాయి, కుమ్ర దత్తలు హాజరయ్యారు. వీరిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కలిసి జీవన స్థితిగతులపై, సంస్కృతి, సాంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారన్నారు. జిల్లా నుంచి గిరిజనులు పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో డీడీ దిలీప్, రాంబాబు, మెస్రం మనోహర్, దేవ్‌రావ్ పాల్గొన్నారు.

గిరిజనులను సన్మానిస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

వీడియోలను బహిర్గతం చేస్తే కఠిన చర్యలు

ఎదులాపురం, ఫిబ్రవరి 6 : వేధింపులు, లైంగికదాడులకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను బహిర్గతం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ గౌష్ ఆలం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సుప్రీ కోర్టు ఆదేశాల మేరకు మహిళలు, చిన్నపిల్లలపై జరిగిన లైంగిక వేధింపులకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు పరస్పరం వాట్సాప్, సోషల్ మీడియాలో కానీ పోస్ట్ చేస్తే వారిపై చర్యలు తప్పవని తెలిపారు. సెక్షన్ 23 పోక్సో చట్టం ప్రకారం శిక్ష అర్హులవుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేసిన వాట్సాప్ గ్రూప్ అడ్మిన్, గ్రూప్ సభ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

యువతకు ఉచిత శిక్షణ

ఉట్నూర్, ఫిబ్రవరి 6: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంయుక్తంగా యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ కుమ్రం లక్ష్మణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుట్టుమిషన్, మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, టూవీలర్ మెకానిక్, హౌజ్ వైరింగ్, ఏసీ రిపేరింగ్, సెల్‌ఫోన్ రిపేరింగ్, సీసీటీవి రిపేరింగ్, ఫోటోగ్రఫి, వీడియోగ్రఫీ కోర్సులపై ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని 18-45 లోపు ఆసక్తి గల యువత పదో తరగతి పాస్‌ఫెయిల్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, తెల్ల రేషన్‌కార్డు, పాన్‌కార్డు, బ్యాంక్ ఖాతా పాస్‌బుక్ జిరాక్స్, 4 ఫొటోలతో మార్చి 10వ తేదీలోగా సంస్థ కార్యాలయం కేబీ కాంప్లెక్స్‌లో అందించాలని సూచించారు. ఇతర వివరాలకు 9949412159 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

CHANGE OF NAME

★ I, SARDAR KHAN, S/o. Alam Khan (Old), R/o. 24-135, Ashok Road, Mancherial-504 208, TS. Changed My Name as MOHAMMED SARDAR KHAN, S/o. Mohammed Alam Khan (New).
NT-311077

★ I, KOMARI CHANDRAKALAVATHI (Old), R/o. 6-12, Market Road, Mancherial-504 208, TS. Changed My Name as KOMARI CHANDRAKALA (New), W/o. Komari Sridharbabu.
NT-311077

★ I, LALOLLA RANJEETHA, W/o. Lalolla Bhasker Reddy, R/o. 5-2, Kadthal, Nirmal, TS, have Changed My Name as LOKA RANJITHA.
NT-311076

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ఇంద్రవెల్లి : కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 6: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్ 42 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో పుష్పలత, పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్‌డోంగ్రే, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అమ్జద్, వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్, మండల కోఆప్షన్ సభ్యుడు మిర్జా జిలానిబేగ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 6 : ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్ అన్నారు. మంగళవారం సాయిరాం కాలనీలో మర్నింగ్ వాక్ నిర్వహించారు. కాలనీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో, కాలనీలో మౌళిక సదుపాయాలకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమలో కాలనీ వాసులతో పాటు ఆత్రం మహేశ్, ఆత్రం ఉపేందర్, మాడావి శంకర్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందిస్తాం

ఉట్నూర్, ఫిబ్రవరి 6: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రోటిగూడ గ్రామానికి చెందిన ఉప్పుల లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.4లక్షల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

16న సమ్మెను విజయవంతం చేయండి

పోస్టర్ విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

ఎదులాపురం, ఫిబ్రవరి 6 : దేశవ్యాప్తంగా ఈ నెల 16వ తేదీన నిర్వహించే గ్రామీణ బంద్ సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్న మొల్ల కిరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో గ్రామీణ బంద్‌కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు కోడ్‌లను రద్దు చేయడంతో పాటు, ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, మతతత్వ విధానాలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, పటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని చెప్పి ఉన్న భూములను కంపెనీలకు దరదత్తం చేస్తుందన్నారు. గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జు ఆశన్న, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి దత్తాత్రి, దేవర్తల స్వామి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం గంగన్న, జిల్లా కమిటీ సభ్యుడు సురేందర్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర నాయకుడు దర్శనాల నగేశ్, రవీందర్, రమకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

నార్నూర్, ఫిబ్రవరి 6 : విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే కిచెన్‌గార్డెన్‌ను ఏర్పాటు చేశామని ప్రధానోపాధ్యాయుడు దుర్వా దేవ్‌షావ్ అన్నారు. మాన్కాపూర్ గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాల ఆవరణలో సాగు చేస్తున్న కిచెన్‌గార్డెన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చిక్కుడు, వంకాయ, టమట, కొత్తిమీర,మెంతి, పాలకూర, ఉల్లి, ఏల్లిపాయ వంటి ఖాళీ స్థలంలో సాగు చేస్తున్నమన్నారు. ఇక్కడ వార్డెన్ ప్రతాప్ ఉన్నారు.

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 6: గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు కుష్టు వ్యాధి నివారణపై పూర్తి అవగాహన ఉండాలని డీపీఎంవో రమేశ్ అన్నారు. మంగళవారం ముత్నూర్ టీడబ్ల్యూఆర్‌జేసీ కళాశాలలో విద్యార్థులకు కుష్టు వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణ కోసం అనేక మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పన్నుల వసూలు చేసే బిల్ కలెక్టర్లకు డ్రెస్ కోడ్

టీ షర్టులు, ఐడీ కార్డులు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ శైలజ

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 6 : పురపాలక పరిధిలో పన్నులు సకాలంలో చెల్లించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా పుర యంత్రాంగం పూర్తి చర్యలు తీసుకుంటుందని ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ శైలజ తెలిపారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. పన్నులు వసూలు చేసే బిల్ కలెక్టర్లకు నూతన డ్రెస్ కోడ్ కింద టీ షర్టులు, ఐడీ కార్డులు అందజేసి వారికి పలు సూచనలు చేశారు.

మాజీ సర్పంచ్‌కు సన్మానం

మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

బోథ్, ఫిబ్రవరి 6: పిప్పల్‌ధరి గ్రామంలో మంగళవారం తాజా మాజీ సర్పంచ్ బీ శ్రీధర్ రెడ్డిని గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఐదేళ్ల పాటు గ్రామాభివృద్ధి కోసం ఆయన ఏనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ పదవికే విరమణ కాని ప్రజా సేవకు కాదన్నారు. గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవ చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్యలక్ష్మి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

రికార్డులు పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ శృతి

జైనథ్, ఫిబ్రవరి 6: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి పథకాన్ని పకడ్బందీగా అముల చేసి కేంద్రంలోని బాలబాలికలతో పాటు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శృతి సూచించారు. మంగళవారం లక్ష్మిపూర్‌లోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీహెచ్ఆర్‌తో పాటు ఫ్రీ స్కూల్ పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యలక్ష్మితో పాటు రోజు గుడ్లను ఉడికించి అందించాలన్నారు. ఆట, పాటల ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బుద్ధులు నేర్పించాలన్నారు. ఆమె వెంట అంగన్‌వాడీ టీచర్లు దేవమ్మ, మమత, వందన, కళావతి ఉన్నారు.

15న జడ్పీ స్థాయి సంఘాల సమావేశం

ఎదులాపురం, ఫిబ్రవరి 6 : ఈ నెల 15వ తేదీన జడ్పీ స్థాయి సంఘాల సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో గణపతి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలు అందజేయాలని సూచించారు.

సోయా కొనుగోలు చేయాలి

జైనథ్, ఫిబ్రవరి 6 : జిల్లాలో పత్తి తర్వాత సోయాబిన్ పంటను ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని భాతీయ కిసాన్ సంఘ్(బీజేపీ) మండలాధ్యక్షుడు ఏనుగు రాకేశ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జైనథ్, బేల సోయా రైతులతో కలిసి మంగళవారం జిల్లా కేంద్రంలోని మార్క్‌ఫెడ్ కార్యాలయంలో డీఎం ప్రవీణ్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ రైతు నాయకులు కంట వెంకటేశ్ రెడ్డి, వెంకన్న, దత్తు, రైతులు ఉన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్ష ఫీజు చెల్లించాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 6 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు వార్షిక పరీక్షల ఫీజు ఈ నెల 12 నుంచి మార్చి 4వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చని డీఈవో ప్రణీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో అడ్మిషన్ పొంది పరీక్షలకు హాజరు కాని వారు, పరీక్ష రాసి ఉత్తీర్ణత కానీ వారు సైతం ఈ పరీక్ష ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

గృహజ్యోతి వివరాలు చెప్పాలి

భీంపూర్, ఫిబ్రవరి 6 : గృహజ్యోతి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించి మండల విని యోగదారులు తమ సిబ్బందికి వివరాలు చెప్పాలని ఏఈ శ్రావణ్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. సిబ్బంది బుధవారం నుంచి కరెంట్ బిల్లులకు వచ్చినప్పుడు వారి ఆధార్, తెల్లరేషన్ కార్డు నంబర్లు విధిగా ఇవ్వాలని కోరారు. ఈ వివరాలు ఇస్తేనే మీటర్ సర్వీసు నంబర్‌కు లింకు చేయడం వీలవుతుందని పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని సూచించారు.

ఆదివాసుల సంస్కృతీ సంప్రదాయాలు కాపాడాలి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 6: ఆదివాసీ గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కాపాడాలని ఆదివాసీ కాంగ్రెస్ ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ కోట్నాక్ తిరుపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆదివాసీల సంస్కృతిని కాపాడుతూనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరవీరుల స్తూపాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా, ఎరువులు

జైనథ్‌లో ఎరువుల కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఏవో వివేక్ కుమార్

జైనథ్, ఫిబ్రవరి 6 : మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతులకు యాసంగి పంటకాలనీకి యూరియా, ఎరువులు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయాధికారి వివేక్ కుమార్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో జైనథ్ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. రైతులకు, సహకార సంఘం సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. ఆయన వెంట సహకార సంఘం మండల కార్యనిర్వహణాధికారి జీ గంగన్న, జైనథ్ వ్యవసాయ విస్తీర్ణధికారి రక్షిత్, సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్ ప్రశాంత్, రైతులు, సిబ్బంది ఉన్నారు.

జాతీయ స్థాయి పోటీలో విద్యార్థి ప్రతిభ

సెహ్వాగ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 6: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చీరాలలో నిర్వహించిన జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో ఎంపీపీ ప్రథమ సంవత్సరం చదువుతున్న సెహ్వాగ్ తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని రెండో స్థానంలో నిలిచారు. సెహ్వాగ్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ అచ్చి శ్రీనివాస్ ఫిజికల్ డైరెక్టర్ అనిత, అధ్యాపకులు రఘునాథ్, సంతోష్‌కుమార్, రమేశ్, నర్సింగరావ్, జ్యోత్స్న, తిరుపతి, రాజ్‌కుమార్, విద్యార్థులు అభినందించారు.

ఎంపీడీవోకు సన్మానం

ఎంపీడీవో, ఎంపీవోను సన్మానిస్తున్న వీడీసీ సభ్యులు

బోథ్, ఫిబ్రవరి 6: కన్గుట్ట గ్రామంలో బోథ్ ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎంపీవో మనోహర్ రెడ్డిని వీడీసీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి కరంజి విద్యార్థిని

రెడ్డి అన్విత

భీంపూర్, ఫిబ్రవరి 6 : జిల్లా విద్యాశాఖ ఇటీవల నిర్వహించిన సాంఘికశాస్త్ర విభాగ పోటీ పరీక్షలో కరంజి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని రెడ్డి అన్విత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ ఎంపికపై హెచ్ఎం ఎలియా, మాజీ సర్పంచ్ స్వాతిక హర్షం వ్యక్తం చేశారు.